సాక్షి
వైఎస్సార్ జిల్లా
శనివారం । 4 । మే । 2024



అడుగడుగునా నీరా'జనం'
పులివెందుల మండల పరిధిలోని కొత్త పల్లె గ్రామంలో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. -12లో



అలజడుల 'పుట్టా'
ప్రశాంతంగా ఉన్న మైదుకూరు నియోజక వర్గ రాజకీయాల్లో టీడీపీ అభ్యర్థి సుధాకర్ యాదవ్ తీరు వలన అలజడులు, నేరాలు మొదలయ్యాయి. -12లో


వాతావరణం
గరిష్ఠం/కనిష్ఠం
46.2 /32.6
జిల్లాలో శుక్రవారం 32.6 - 46.2 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 4.3 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్

మండుటెండల్లో సొమ్మసిల్లి పోయారు!

ప్రభుత్వం అందించిన ఫించన్ నగదు ఇంటికి రాకుండా అడ్డుకుంటున్న టీడీపీ వైఖరిపై పండుటాకులు మండిపడ్డారు. ప్రతినెలా 1వ తేదీన పింఛన్ ఇచ్చే వలంటీర్ వ్యవస్థ దూరమవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని ధ్వజమెత్తారు. మండుటెండల్లో ..చిగురుటాకులా నేలరాలుతున్న వృద్ధులపై కొంచెమైనా జాలి లేదా బాబూ.. మా ఉసురు తగులుతుందిలే అంటూ శాపనార్థాలు పెడుతున్నారు. వరుసగా మూడో రోజూ పింఛన్ దారులు తమ పింఛన్ సొమ్ము కోసం బ్యాంకుల చుట్టూ తిరగలేక అలసిపోయారు. ఎక్కడికక్కడ సొమ్మసిల్లిపోయారు. -నెట్‌వర్క్



వేంపల్లె .. పింఛన్ కోసం బ్యాంకులో క్యూలో నిలిచిన వృద్ధులు



● ఈ పాపం బాబుదే ● వలంటీర్లను లేకుండా చేయడం వల్లే ఈ దుస్థితి ● కష్టాలు తెచ్చిపెట్టారంటూ చంద్రబాబుపై వృద్ధుల ఆగ్రహం



పింఛన్ కోసం తిప్పలుపడ్డ తొండలదిన్నెకు చెందిన వికలాంగుడు తులసికృష్ణ



కమలాపురంలో బ్యాంక్ తెరవక ముందే బయట వేచి ఉన్న వృద్ధులు



ప్రొద్దుటూరులో బ్యాంకులో పింఛన్ కోసం వృద్ధుల క్యూ

వలంటీర్ లేని లోటు స్పష్టం

కడప రూరల్: జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ప్రక్రియ పండుటాకులను చాలా ఇబ్బందులకు గురి చేసింది. వలంటీర్‌లను దూరంగా ఉంచడంతో ప్రభావం పింఛన్ల పంపిణీపై చూపింది. సమాచారం ఇచ్చేవారు లేక వలంటీర్ లేని లోటు స్పష్టంగా కనిపించింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం పింఛన్లు 2,67,492కు గాను రూ 79.10 కోట్లను అందజేయాలి. అందులో 1,87,103 మందికి బ్యాంకుల ద్వారా, 80,389 మందికి సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్ల సొమ్మును అందజేయాలి. మూడవ రోజైన శుక్రవారం సాయంత్రానికి 2,60,543 మందికి రూ .77,08,92,000 పంపిణీ చేశారు. దీంతో పింఛన్ల పంపిణీ 97.4 శాతం నమోదైంది. కాగా బ్యాంకుల ఖాతాల ద్వారా పింఛన్ల పంపిణీ ప్రక్రియ పండుటాకులకు శాపంగా మారిందనే చెప్పవచ్చు. పట్టణ ప్రాంతాల వారితో పాటు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారు 10 కిలో మీటర్లకు పైగా ఉన్న బ్యాంకుల వద్దకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వృద్ధులే గాక మిగతా కేటగిరీకి చెందిన వారిలో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతన్నారు. వారు బ్యాంకులకు చేరలేక...బ్యాంకుల వద్దకు చేరాక క్యూలో నిలబడలేక సతమతమయ్యారు. దీంతో అవ్వాతాతలు నాటి చంద్రబాబు పాలనను గుర్తు తెచ్చుకొని శాపనార్థాలు పెట్టారు.

వలంటీర్లను అడ్డుకోవడం సరికాదు




వలంటీర్లను ప్రతినెల 1వతేదీ ఉదయాన్నే తలుపుతట్టి పింఛన్‌ను తీసుకువచ్చి ఇచ్చేవారు. దీనివల్ల మాలాంటి వృద్ధులకు ఎంతో మేలు జరిగేది. ఇలా సేవచేస్తున్న వారిని నిబంధనల పేరుతో అడ్డుకోవడం సరికాదు. పింఛన్ పొందేందుకు రెండు నెలల నుంచి ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. ఫించను సొమ్మే జీవనాధారం. మాలాంటి వాళ్లకు ఇబ్బందులు పెట్టడం సరికాదు. - లక్ష్మీదేవి, శ్రీరామ్ నగర్ గుట్ట, వేంపల్లె

20కిలోమీటర్ల నుంచి వచ్చా



పింఛన్ సొమ్ము బ్యాంకు నుంచి తీసుకునేందుకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిడ్డంగివారిపల్లె నుండి మండుటెండలో ఆటోలో వేంపల్లెకు చేరుకొని బ్యాంకులో నగదు తీసుకున్నా. రవాణా ఇతర ఖర్చులు కలిపి రూ.250ల వరకు అయ్యాయి. బ్యాంకు వద్దకు వచ్చేందుకు చాలా కష్టాలు పడ్డాను. – సరస్వతి, గిడ్డంగివారిపల్లె, వేంపల్లె మండలం

ఖాతా డెడ్ అయ్యిందంట



ఫించన్ సొమ్ము పొందేందుకు ఉదయాన్నే వేంపల్లెలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్దకు వెళ్లాను. బ్యాంకు పుస్తకం చూపిస్తే పరిశీలించిన సిబ్బంది ఖాతా డెడ్ అయిందన్నారు. ఆధార్‌కార్డు, పాన్‌కార్డు జిరాక్స్ కాపీలను తీసుకురమ్మన్నారు. అవన్నీ అందిస్తేనే మళ్లీ బ్యాంకు ఖాతాను పునరుద్ధరించిన తర్వాత ఫించన్ సొమ్ము జమ చేస్తామన్నారు. – షేక్ మహబున్ని, బిదాలమిట్ట వీధి, వేంపల్లె



ఈమె పేరు కోనేటి వెంకటసుబ్బమ్మ. ఈమె ఎర్రగుంట్ల మండలంలోని రామాంజనేయపురంలో నివాసం ఉంటోంది. పింఛన్ డబ్బును ఐసీఐసీఐ బ్యాంకులో ఇస్తారని చెప్పడంతో రూ.250 ఆటో మాట్లాడుకుని ఎండలో ప్రొద్దుటూరుకు వచ్చింది. ఈ కష్టాలు పగవాడికి కూడా వద్దని ఆవేదన వ్యక్తం చేసింది.



ఈమె పేరు సారు కోళ్ల ఓబుళమ్మ. దువ్వూరు మండలంలోని మదిరేపల్లె గ్రామానికి చెందిన ఈమెకు ఐసీఐసీఐ బ్యాంకులో పింఛన్ వేశారని చెప్పడంతో ప్రొద్దుటూరుకు వచ్చారు. భర్త బాలగంగయ్యతో కలసి ఆమె బ్యాంకుకు వచ్చారు. పింఛన్ కోసం మంగళ వారం రావాలని అధికారులు వెనక్కి పంపారు.

రెండు రోజులుగా తిరుగుతున్నా



మాది ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీనివాసనగర్. ప్రతి నెల ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేవారు. ఈనెల బ్యాంకులో వేశామని చెప్పడంతో వచ్చాను. ఇక్కడ అకౌంట్ ఉన్న విషయం నాకే తెలియదు. ఆటోకు రూ.100 పెట్టుకుని వచ్చాను. – పుల్లమ్మ, శ్రీనివాసనగర్, ప్రొద్దుటూరు

లెక్క బ్యాంకులో పడలేదంట



నా పింఛను లెక్క బ్యాంకులో పడింది అని సచివాలయం వాళ్లు చెప్పినారు.బ్యాంకీలోకి పోతే అకౌంటుకు నీ ఆధార్ కార్డు లింకు కాలేదు అవ్వా మా బ్యాంకులో పింఛను లెక్క పడ లేదు అంటున్నారు. ముసిలోల్లను ఇబ్బందులు పెట్టినోళ్లు నాశనం అయిపోతారు. -సాయిబీ, వీరనారాయణపల్లె,చక్రాయపేట

ఇంటి వద్దకే వచ్చి ఇవ్వాలి

నేను వికలాంగుడిని పింఛన్ డబ్బు కోసం టంగుటూరు బ్యాంకు వద్దకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థి తి ఏర్పడింది. జగనన్న ప్రభుత్వంలో వలంటీర్లు ఇంటి వద్దకే తెచ్చి ఇచ్చేవారు. దీంతో చాలా సంతోషంగా ఉండేది. ప్రస్తుతం టంగుటూరుకు వెళ్లి తెచ్చుకోవాలంటే ఇబ్బందవుతోంది. పింఛన్ డబ్బు ఇంటి వద్దకే తెచ్చి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. - తులసి కృష్ణ, తొండలదిన్నె

న్యూస్‌రీల్


దరఖాస్తుల ఆహ్వానం

కడప ఎడ్యుకేషన్: కడప నగరం చిన్నచౌక్‌లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 2024–25 విద్యా సంవత్సరానికి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి.విజయలక్ష్మి తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు అర్హులైన బాలికలు తమ దరఖాస్తులను చిన్నచౌక్‌లోని గురుకుల పాఠశాలలో అందచేయాలని ఆమె తెలిపారు. వివరాలకు 9440687844, 8555074045 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ముందే ప్రవేశాలు సరికాదు

కడప ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ బోర్డు అడ్మిషన్ నోటిఫికేషన్ ఇవ్వకముందే ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు తీసుకుంటున్నా, డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందినా సదరు జూనియర్ కళాశాల గుర్తింపు రద్దుకు సిఫారసు చేస్తామని ఇంటర్ ఆర్‌ఐవో బండి వెంకటసుబ్బయ్య హెచ్చరించారు. ఇంటర్ విద్యామండలి 2024–25 విద్యా సంవత్సరానికి అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జూనియర్ కళాశాలల అడ్మిషన్లు జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయన్నారు. వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక వేదనకు గురిచేస్తున్న ప్రైవేటు జూనియర్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరబ్‌గౌర్ హెచ్చరించినట్లు ఆర్‌ఐవో బండి వెంకటసుబ్బయ్య తెలిపారు.

ఆలయానికి రూ.7.20లక్షలు కానుక



ఆలయ చైర్మన్ వుట్టి నాగశయనంకు బాండ్‌ను అందచేస్తున్న వీరప్రసాద్ తదితరులు

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక మేదరవీధిలోని శ్రీ రామలింగ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయ నిర్వహణకు శుక్రవారం భక్తులు రూ.7.20లక్షలు కానుకగా అందించారు. పేరి గురుమూర్తి, అంపావతిన వీరప్రసాద్ రూ.6.20లక్షలు, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, వేణుగోపాల్ దంపతులు రూ.ఒక లక్ష ఆలయ నిర్వహణకు గాను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను ఆలయ కమిటీ చైర్మన్ వుట్టి నాగశయనంకు అందించారు. ఆలయ కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు పోసా వెంకట లక్ష్మయ్య, గిద్దలూరు ఈశ్వరయ్య, పోసా శివప్రసాద్, అర్చకుడు రాఘవేంద్ర, భక్తులు పాల్గొన్నారు.

జిల్లాకు చేసిన మేలు చెప్పగలరా!

చంద్రబాబును ప్రశ్నించిన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు

కడప కార్పొరేషన్: పద్నాలుగేళ్ల తెలుగుదేశం పార్టీ పాలనలో ఈ జిల్లాకు చేసిన మేలు ఏమిటో చెప్పాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, రీజనల్ కో ఆర్డినేటర్ కె. సురేష్ బాబు టీడీపీ అధినేత చంద్రబాబును ప్రశ్నించారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి, వేర్‌హౌస్ కార్పొరేషన్ చైర్మెన్ కరిముల్లాతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో జరిగిన అభివృద్ధిని చూసి చంద్రబాబుకు కళ్లుకుట్టి, కడుపుమంటతో విమర్శలు చేశారన్నారు. ఆయన కడపలో సభ నిర్వహించిన ఏడురోడ్ల కూడలి గతంలో ఎలా ఉండేదో, ఇప్పుడెలా ఉందో చూడాలన్నారు. చంద్రబాబు పాలనలో చెప్పుకోదగిన ఒక్క మంచి పథకమైనా ఉందా అని ప్రశ్నించారు. 2014లో 680 హామీలిచ్చి ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, అధికారాన్ని ఉపయోగించి తమ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనుగోలు చేయడమే వారు చేసిన ఘనత అని ధ్వజమెత్తారు. కూటమి మేనిఫెస్టోను ప్రజలెవరూ నమ్మడం లేదన్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక కుల మతాలు, పార్టీలకతీతంగా అర్హులైతే చాలు సంక్షేమ పథకాలు ఇచ్చారన్నారు. కడపలో సుమారు రూ.2400కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ బాబు, చిత్రంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

వైఎస్ జగన్ వచ్చాకే గండికోటలో 26 టీఎంసీలు, బ్రహ్మంసాగర్‌లో 17టీఎంసీలు నిల్వ చేయడం జరిగిందన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై విమర్శలు సరికాదన్నారు. తన జీవితం తెరిచిన పుస్తకమని, తాను అవినీతి చేసి ఉంటే కడప ప్రజలు ఇన్ని సార్లు తనను గెలిపించేవారు కాదన్నారు.

విద్య, వైద్య రంగాలకు పెద్దపీట: ఎమ్మెల్సీ

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి అన్నారు. నాడు–నేడు ద్వారా స్కూళ్లను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేశారన్నారు. తాను అధికారంలోకి వస్తే ఏం చేస్తానో చెప్పకుండా వైఎస్సార్‌సీపీని విమర్శించడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.

రేపటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

● 23,203 పోస్టల్ బ్యాలెట్లు
● నియోజకవర్గ కేంద్రాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు
● జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు

కడప సెవెన్‌రోడ్స్: పోస్టల్ బ్యాలెట్ల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే కార్యక్రమం ఈనెల 5 నుంచి 7వ తేది వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే పీఓలు, ఏపీఓలు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది 14,640 మందికిగాను 13,536 మంది తమ పోస్టల్ బ్యాలెట్లను ఈనెల 5వ తేది అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో వినియోగించుకుంటారన్నారు. ఇతర జిల్లాలకు చెందిన 3570 మంది రిజిష్టర్డ్ ఓటర్లకు కూడా అదేరోజు పోస్టల్ బ్యాలెట్ల ద్వారా ఓటువేసే అవకాశం కల్పించామన్నారు. ఈనెల 6, 7 తేదీలలో హోమ్ ఓటింగ్ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 85 ఏళ్ల పైబడిన వారు 7365 మందికిగాను 519 మంది, 18,532 మంది దివ్యాంగులకు గాను 359 మంది కలిపి మొత్తం 878 మంది హోమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని వివరించారు. వీరు కూడా పోస్టల్ బ్యాలెట్ల ద్వారా ఓటు వేస్తారని చెప్పారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే 2731 మంది పోలీసు సిబ్బంది, 352 మంది అత్యవసర సర్వీసులకు చెందిన సిబ్బంది, ఇతర పోలింగ్ విధులు నిర్వర్తించే 2136 మంది ఈనెల 6వ తేది తమ పోస్టల్ బ్యాలెట్లను ఆయా నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద వినియోగించుకోనున్నారని తెలిపారు. ఇలా మొత్తం 23,203 మంది జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయనున్నట్లు పేర్కొన్నారు. ఇక ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు, ఓటరు గైడ్ పంపిణీ కార్యక్రమం ఈనెల 6వ తేది నాటికి ముగుస్తుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ కేసుల వివరాలను పత్రికల ద్వారా వెల్లడించాలని ఆదేశించారు. గత ఎన్నికల్లో 38 పోలింగ్ కేంద్రాలు వల్నరబుల్ కింద ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 14కు తగ్గిందని పేర్కొన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే వెబ్ కాస్టింగ్ ఉంటుందన్నారు. ముద్దనూరు మండలంలోని రెండు పోలింగ్ కేంద్రాల్లో సిగ్నల్స్ లేవన్నారు. ఆపరేటర్ ద్వారా పోలీసుస్టేషన్, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి అనుసంధానం చేస్తామన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

నియోజకవర్గం	ఫెసిలిటేషన్ కేంద్రం
124–బద్వేలు	జెడ్పీ బాలుర హైస్కూలు
126–కడప	గాంధీనగర్ మున్సిపల్ హైస్కూలు
129–పులివెందుల	అహోబిళాపురం ప్రభుత్వ హైస్కూలు
130–కమలాపురం	బీఎస్ఎస్ఎస్ బాలికల హైస్కూలు
131–జమ్మలమడుగు	ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల
132–ప్రొద్దుటూరు	అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూలు, టీబీ రోడ్డు
133–మైదుకూరు	జెడ్పీ బాలుర హైస్కూలు

జిల్లా ఫెసిలిటేషన్ సెంటర్: జయనగర్ మున్సిపల్ బాలికల హైస్కూలు

హద్దు మీరితే బైండోవరే!

● జిల్లాలో ఇప్పటివరకు 3801 కేసుల్లో 18,620 మంది బైండోవర్
● వీరిలో నగంమందిపై రౌడీ, సస్పెక్ట్ షీట్లు
● తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పోలీసులు

కడప అర్బన్: సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి పోలీసుశాఖ జాగ్రత్తలు తీసుకుంటోంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై దృష్టి సారించింది. కొందరిని బైండోవర్ చేయడంతో పాటు అనుమానితులకు హెచ్చరికలు జారీ చేస్తోంది. ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే బైండోవర్ (బాండ్ ఫర్ గుడ్ బిహేవియర్) చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలునాటి నుంచి పోలీసులు బైండోవర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా వ్యాప్తంగా గొడవల్లో పాల్గొన్న వారు, అనుమానితులపై ఈ చర్యలు తీసుకుంటున్నారు. వారి నుంచి హామీ పత్రంతో పాటు రూ. 2 లక్షలకు బాండ్ ఆధారంగా బైండోవర్ చేస్తున్నారు.

అతిక్రమిస్తే బౌండ్‌డౌన్...

బాండ్‌లో రాసిచ్చిన హామీని అతిక్రమిస్తే దానిని బౌండ్‌డౌన్ అంటారు. బాండ్ రాసి ఇచ్చిన రోజు నుంచి ఆరు మాసాల వరకు నేరాలకు పాల్పడకూడదు. ఏదైనా నేరం చేసినా, వారిపై కేసు నమోదైనా పోలీసులు 24 గంటల్లో అరెస్ట్ చేస్తారు. ఇచ్చిన హామీ ప్రకారం బాండ్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు వ్యక్తుల నుంచి వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు పంపిస్తారు. బైండోవర్ పత్రాలు ఆరు మాసాల పాటు పోలీసుల దగ్గరే ఉంటాయి.



ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హులే....

ఒకటి, రెండు, అంతకంటే ఎక్కువసార్లు తహశీల్దార్ల ఎదుట హాజరైన వ్యక్తులపై రౌడీషీట్ తెరవవచ్చు. షీట్ తెరవాలనీ సంబంధిత స్టేషన్ సీఐ ప్రతిపాదన డీఎస్పీకి సిఫారసు చేస్తారు. ఒక్కసారి తెరిస్తే ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హులవుతారు. పాస్‌పోర్ట్ లభించదు. వారు ఉండే ప్రాంతాల్లో ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు, గొడవలు, ఘర్షణలు జరిగితే షీట్ ఉన్న వ్యక్తులను పిలిపించి విచారిస్తారు. ప్రస్తుతం జరుగుతున్న బైండోవర్‌లలో యువతనే అగ్రస్థానంలో ఉండటం గమనార్హం. తల్లిదండ్రులు, పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

పోలీసుల సూచనలు ఇవీ...

ఎన్నికల వేళ యువత మరిన్ని జాగ్రత్తలు పాటించాలనీ పోలీసులు సూచిస్తున్నారు. అభిమాన నాయకులు పిలిచారనీ బైకు ర్యాలీల్లో పాల్గొనడం, ప్రత్యర్థుల్లో ఘర్షణకు దిగడం వంటివి ఎంతమాత్రం సరికాదనీ హెచ్చరిస్తున్నారు. అలా వ్యవహరిస్తే బైండోవర్ తప్పదనీ, చేసిన తప్పుకు ఏళ్ల తరబడి స్టేషన్ల చుట్టూ తిరగడంతో పాటు కోర్టు మెట్లు ఎక్కాల్సి వస్తుందంటున్నారు. అటువంటి వారిపై ఏ ఎన్నికలు వచ్చినా ముందుగా బైండోవర్ చేస్తుంటారు. వారి సమీపంలో ఎటువంటి అసాంఘిక, హింసాత్మక సంఘటనలు జరిగినా వారు స్టేషన్‌కు రావాల్సిందే.

వైఎస్సార్ జిల్లాలో బైండోవర్‌లు ...

జిల్లాలో వివిధ నేరాలకు గతంలో పాల్పడినా, ప్రస్తుతం వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారిని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు బైండోవర్ చేశారు. వీరిలో రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్స్ కలిగిన వారు కూడా ఉన్నారు. జిల్లాలో జనవరి నుంచి మార్చి నెలాఖరు వరకు 3607 కేసుల్లో 17815 మందిని బైండోవర్ చేశారు. ఏప్రిల్ నెలలో 194 కేసుల్లో 805 మందిని బైండోవర్ చేశారు. దీంతో మొత్తం ఇప్పటివరకు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 3801 కేసులకుగాను, 18620 మందిని పోలీసు అధికారులు, తమ సిబ్బందితో కలిసి బైండోవర్ చేశారు.

▶▶ బైండోవర్ అంటే....

శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారు, గొడవలు సృష్టించే అవకాశం వున్న వ్యక్తులను ఎన్నికల సమయంలో మద్యం, బెల్ట్ షాపుల నిర్వాహకులు, రౌడీషీటర్లను సంబంధిత తహశీల్దార్ ఎదుట పోలీసులు హాజరు పరుస్తారు. ఒక్కొక్కరితో రూ. 2లక్షలకు బాండ్ పేపర్ రాయించుకుంటారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడబోమనీ లిఖిత పూర్వకంగా హామీ తీసుకుంటారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేస్తారు. ఈ ప్రక్రియ సత్ప్రవర్తనకు హామీ (బైండోవర్) అంటారు. గుంపుగా దాడికి పాల్పడినా శాంతి భద్రతలకు భంగం కలిగించినా తహశీల్దార్ లేదా ఆర్‌డీఓ (నేరాన్ని బట్టి) ఎదుట పోలీసులు హాజరుపరుస్తారు. బైండోవర్ తర్వాత వ్యక్తి ప్రవర్తనలో మార్పు రాకపోతే జైలు పంపించే అధికారం పోలీసులకు ఉంటుంది.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే బైండోవర్ తప్పదు



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుంది. పోలీసుస్టేషన్ల పరిధిల్లో రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లు, గతంలో బైండోవర్ కాబడిన వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి సారీ వారిపై బైండోవర్ చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. ప్రధానంగా యువత, విద్యార్థులు నేరాలకు, అల్లర్లకు దూరంగా ఉండాలి. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఎప్పటికపుడు తమ పిల్లలను నేరాలవైపు ఆకర్షితులు కాకుండా చూసుకోవాలి. – సిద్దార్థ్ కౌశల్, జిల్లా ఎస్పీ

7న కడపకు రాహుల్‌గాంధీ రాక



కడప వైఎస్ఆర్ సర్కిల్: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 7వ తేదీన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రానున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి సభాస్థలిగా మున్సిపల్ మైదానాన్ని ఎంపిక చేసినట్లు సమాచారం.

నేడు సదస్సు

కడప వైఎస్ఆర్ సర్కిల్: కడప సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 4న ఐ ఎం ఎ .హాల్ లో 'మన ఆర్థిక పరిస్థితి- దేశ భవిష్యత్తు'అనే అంశం పై సదస్సు నిర్వహించనున్నట్లు ఆ ఫోరం జిల్లా నాయకులు కామనురు శ్రీనివాసులురెడ్డి,బి దస్తగిరిరెడ్డి తెలిపారు శుక్రవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆర్థికవేత్త విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ప్రధాన వక్తగా హాజరుకానున్నట్లు వెల్లడించారు. దేశం వెలిగిపోతోందని పేదరికం తగ్గిపోయింది అంటున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీలు చెప్పడం సిగ్గు చేటన్నారు. ఈ సదస్సు ద్వారా అన్ని అంశాలను కూలంకుషంగా తెలియజేయటానికి అలాగే హాజరైన వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తారని చెప్పారు. ఈ సదస్సుకు మేధావులు ఉపాధ్యాయులు , ఉద్యోగులు, బ్యాంకింగ్ పోస్టల్ బీఎస్ఎన్ఎల్, విద్యుత్, ఎల్ఐసీ, ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

క్లుప్తంగా

వ్యక్తి అదృశ్యం – కేసు నమోదు


సునీల్ రాబిన్ (ఫైల్)

కడప అర్బన్ : కడప నగరంలోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీపేటలో నివాసం వుంటున్న సునీల్ రాబిన్ (30) ఈ నెల 22న ఇంటి నుంచి పెయింట్ పనికోసం వెళ్లాడు. 27న మరలాతన భార్య లతకు ఫోన్ చేసి త్వరగానే ఇంటికి వస్తానని తెలియజేశాడు. తరువాత ఫోన్ స్విచ్ఛాఫ్ రావడం, మరలా ఇంటికి రాకపోవడంతో సునీల్ రాబిన్ భార్య లత శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వైభవంగా ఉరుసు ఉత్సవం


ఉరుసు ఉత్సవానికి పోటెత్తిన భక్తులు

జమ్మలమడుగు రూరల్ : పట్టణంలోని పెన్నానది ఒడ్డున వెలసిన హజరత్ సయ్యద్ షా గూడ్‌మస్తాన్ వలి ఉరుసు ఉత్సవాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. గురువారం అర్ధరాత్రి గంధం తీసుకుని దర్గా నుండి పట్టణంలోని పురవీధుల గుండా చాందీనితో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. శుక్రవారం ఉరుసు సందర్భంగా భక్తుల వివిధ ప్రాంతాల నుంచి కుల మతాలకు అతీతంగా తరలివచ్చి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంతరం రాత్రి 10 గంటలకు నిర్వహించిన ఖవ్వాలి కార్యక్రమం భక్తులకు ఆకట్టుకుంది.

అక్రమ మద్యం నిల్వలపై కంట్రోల్ రూంకు ఫిర్యాదు చేయండి

రాయచోటి టౌన్ : ఎన్నికల వేళ అక్రమంగా మద్యం అమ్మినా, నిల్వలు ఉంచినా వెంటనే ఎక్సైజ్ శాఖ కంట్రోల్ రూంకు ఫిర్యాదు చేయాలని అన్నమయ్య జిల్లా అబ్కారీ అధికారి మెరుగు వినియ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మద్యం నిల్వలు ఉంచినట్లు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. దీనికోసం 8106843571/8247049853 లకు ఫోన్ చేయవల్సిందిగా కోరారు.

సిద్దవటంలో చోరీ


దొంగతనం జరిగిన మహబూబ్ భాషా షాపు

సిద్దవటం : సిద్దవటం పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న షేక్ మహబూబ్‌భాషా గాలి మిషన్, కూల్‌డ్రింక్ షాపులో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితుని కథనం మేరకు... దుండగులు షాపు తాళాలను పగుల గొట్టి రూ.70 వేల విలువ చేసే సిగరెట్ ప్యాకెట్లు, రూ. 30 వేల టూవీలర్ అపోలో కంపెనీ టైర్లు, రూ.20వేల నగదుతోపాటు షాపులోని పుటేజ్‌ల డీవీఆర్‌ను ఎత్తుకెళ్లారన్నారు. సిద్దవటం పోలీసు స్టేషన్‌లో బాధితుడు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ పెద్ద ఓబన్న వివరణ కోరగా స్థలాన్ని పరిశీలించామన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక


జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీలోనికి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు


మైదుకూరు : దొడియం కుటుంబీకులతో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

జమ్మలమడుగు : ఎర్రగుంట్ల మండలం దండుపల్లి గ్రామానికి చెందిన దాసరి ఆంజనేయులు, మారెన్నతోపాటు పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక పార్టీకార్యాలయం వద్ద ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జమ్మలమడుగు మండలం పి.బొమ్మెపల్లి గ్రామం, బీఆర్ కొట్టాల ,ఒంటిమిద్దె గ్రామాలలోని కర్రురామకృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, రమణారెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మరో 30 కుటుంబాలు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మైలవరం మండలం కర్మలవారిపల్లి గ్రామంలో కాస మోహన్‌రెడ్డి, గువ్వ సూర్యనారాయణరెడ్డి, ఈశ్వర రెడ్డి, రమణారెడ్డి, కుమార్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలతోపాటు 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, వెంకట శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోపులాపురంలో 40 కుటుంబాలు

కమలాపురం : మండలలోని సి.గోపులాపురం గ్రామానికి చెందిన వెంకట సుబ్బారెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, చెన్నారెడ్డి, రామసుబ్బారెడ్డి, వంశీధర్, చెన్నప్ప, వలి, ఇమాంసాబ్, మరియ రోజా, గౌస్‌బీ తదితర 40 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, నియోజకవర్గ నాయకుడు సాయినాథశర్మ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం దూరదృష్టితో ఆలోచించే నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరో సారి సీఎం చేసుకోవాల్సిన అసవరం ఎంతైనా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఈ గ్రామం నుంచి 90 శాతం ఓట్లు వైఎస్సార్‌సీపీకే వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, రమణారెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నాగరాజాచారి, లక్ష్మీనారాయణరెడ్డి, జనార్ధన్ రెడ్డి, జయసుబ్బారెడ్డి, కొండారెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో...

మండలంలోని పొడదుర్తికి చెందిన పరిమిశెట్టి పెద్ద రాజాను ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీరాం రమణ, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 100 కుటుంబాలు

మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీలోని 8, 9 వార్డులకు చెందిన 100 కుటుంబాల వారు శుక్రవారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి ఆధ్వర్యంలో 8వ వార్డుకు చెందిన దొడియం కుటుంబీకులు దొడియం మహబూబ్ బాషా, దొడియం గౌస్ పీర్, దొడియం మహ్మద్ బాషా, దొడియం సల్మాన్, దొడియం సాహెల్, దొడియం హర్షద్, షేక్ రఫీ, సర్దార్, షేక్ అతావుల్లా, ఆసిఫ్, నూరుల్లా, ఇమామ్, గణేష్, సందీప్, పవన్, ఓంకార్, నాయబ్, చంద్ర, షఫీ, నూర్ అహమ్మద్ తదితర 40 కుటుంబాల వారికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ నూర్‌బాషా రసూల్ సాహెబ్, భరత్ కుమార్‌రెడ్డి, ఎంఆర్‌ఎఫ్ సుబ్బయ్య, గోశెట్టి రామచంద్ర, కందనూరి షరీఫ్, పఠాన్ చాంద్ బాషా, షాషా, ముజాఫర్, రమణారెడ్డి పాల్గొన్నారు.

9వ వార్డులో...

వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, రామచంద్రారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో 9వ వార్డుకు చెందిన అబ్దుల్ వహాబ్, పెద్ద హున్నూర్ బాషా, హున్నూర్ బాషా, గుల్బర్గా, జాఫర్, వంశీ, ఫక్రుద్దీన్, ముంతాజ్, నూర్ బాషా, గౌస్, బడీమున్నా, నూర్జహాన్, మాబుచాన్, ముబీన్, ఖాసీంబీ, ఖాజాబీ, బుతాజీ, హుస్సేన్ బీ, అబ్దుల్ ఖాదర్, మహ్మద్, కరీం, ఆసిఫ్, రసూల్, మౌలాలి, గంగాధర్, బుజ్జి తదితర 60 కుటుంబాల వారికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేపీ లింగన్న, భరత్ కుమార్‌రెడ్డి, ఎంఆర్‌ఎఫ్ సుబ్బయ్య, కౌన్సిలర్ వెంకట సుబ్బన్న, ముజాఫర్, నాయబ్ రసూల్, గోశెట్టి రామచంద్ర, షౌకత్, అక్బర్, జాఫర్, ట్రాక్టర్ గౌస్, ఖాదర్, మాబుచాన్, ఎద్దుల బండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నాగులపల్లెలో టీడీపీకి షాక్..

చాపాడు : మండలంలోని నాగులపల్లెలో పట్టు కలిగిన టీడీపీకి శుక్రవారం షాక్ తగలింది. ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు సానా నరసింహారెడ్డి, సానా రమణారెడ్డిలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా ధరించి వైఎస్సార్‌సీపీ చేరారు.

వేంపల్లెలో 40 కుటుంబాలు

వేంపల్లె : స్థానిక బిడాలమిట్ట ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఫయాజ్, రియాజ్, బాబాజీ, సమీర్, జహీర్, అల్తాఫ్, బర్కత్, అబ్దుల్ రెహమాన్, ఇస్మాయిల్‌తోపాటు 40 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు వారికి కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలనను ఆకర్షితులై పార్టీలోకి చేరడమైందన్నారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ వలీ, హబీబుల్లా, రుద్ర భాస్కర్ రెడ్డి, ఆది కసిరెడ్డి, మునీర్, బిఎస్ షేక్షావలి పాల్గొన్నారు.

కమ్మవారిపల్లెలో 15 కుటుంబాలు

చింతకొమ్మదిన్నె : మండలంలోని కమ్మవారి పల్లి గ్రామంలో శుక్రవారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 15 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


కమలాపురం : సి.గోపులాపురంలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, సాయినాథ శర్మ


టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


చాపాడు : నాగులపల్లెలో ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన నరసింహారెడ్డి, రమణారెడ్డి


మైదుకూరు: వైఎస్సార్‌సీపీలో చేరిన 9వ వార్డుకు చెందిన వారితో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఆర్థిక ఇబ్బందులతో సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య

షేర్ మార్కెట్‌లో పెట్టుబడులతో నష్టాలు

మదనపల్లె : షేర్ మార్కెట్లో పెట్టుబడులతో నష్టాలు, ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా కుంగిపోయిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మదనపల్లి మండలంలో జరిగింది.వేంపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్, హేమావతి దంపతులకు బైగారి రాజేష్, బైగారి సతీష్, సుమలత ముగ్గురు సంతానం. వారిలో బైగారి సతీష్ (49) యూఎస్‌లో చదువుకొని సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డాడు. కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులోని గౌడన్నపాళ్య ప్రాంతంలో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ జీవిస్తున్నాడు. 20 సంవత్సరాల క్రితం శ్రీలక్ష్మితో వివాహం కాగా, కర్ణాటక కోర్టులో విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి సతీష్ ఉద్యోగం చేస్తూ ఒంటరిగా జీవిస్తున్నారు. ఈ క్రమంలో తన సంపాదనను షేర్ మార్కెట్‌లో పెట్టుబడిగా ఉంచాడు. భారీగా నష్టాలు వచ్చి ఓవైపు ఆర్థిక ఇబ్బందులు, మరోవైపు ఒంటరితనం భరించలేక మద్యానికి బానిస అయ్యాడు. ఇటీవల ఒత్తిడి అధికం కావడంతో, తల్లి హేమలతను వద్ద రూ.3 లక్షలు తీసుకున్నాడు. మరో లక్ష రూపాయలు తండ్రి చంద్రశేఖర్‌ని అడిగాడు. ఈ నెల 1వ తేదీ రాత్రి బెంగళూరు నుంచి ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఉదయం తండ్రి పొలం వద్దకు వెళ్లగా, తల్లి డ్వాక్రా నగదు చెల్లించేందుకు వెళ్లారు. ఆ సమయంలో సతీష్ తీవ్ర మనస్థాపం చెంది ఇంటి రేకుల షెడ్డులోని గదిలోకి వెళ్లి తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి వచ్చిన తల్లి గమనించి కేకలు వేయగా చుట్టుపక్కల వారు వచ్చి సతీష్ కిందకి దించి, తాలూకా పోలీసులకు సమాచారం అందించారు.హుటాహుటిన మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, సీఐ ఎన్. శేఖర్ ఆదేశాలతో దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.


ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సతీష్

జగనన్నకు తోడుగా మేమంతా సిద్ధం


మాట్లాడుతున్న టీటీడీ బోర్డ్ మెంబర్ యానాదయ్య

కమలాపురం : నాయీ బ్రాహ్మణులకు అడిగినవన్నీ ఇచ్చిన జగనన్నకు తోడుగా తామంతా సిద్ధం అని ఏపీ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఇతర నాయకులతో కలసి శుక్రవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నాయీ బ్రాహ్మణులకు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరంగా అత్యున్నత అవకాశం కల్పించిన జగనన్నను మళ్లీ సీఎం చేసుకునేందుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామన్నారు. చంద్రబాబు హామీ నెరవేర్చక పోవడంతో పాటు తమ తోకలు కత్తిరిస్తానని చెప్పారని గుర్తు చేశారు. నాయీ బ్రాహ్మణులకు ఏటా రూ.10వేల చొప్పున 4 విడతల్లో 50వేల మందికి రూ.200 కోట్లు ఇచ్చారన్నారు. అలాగే సెలూన్ షాపులకు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించారన్నారు. తిరుమలతో సహా 1150 ఆలయాల్లో పాలక వర్గంలో నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించారన్నారు. ఆలయాల్లో క్షురకులుగా పని చేస్తున్న వారిని ఎండోమెంట్ ఉద్యోగులుగా గుర్తిస్తూ నెలకు రూ.20 వేల జీతం ఇచ్చిన ఘనత జగనన్నదేనన్నారు. ఈ సమావేశంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గురప్ప, రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు నిత్యపూజయ్య, జిల్లా కార్యదర్శి పెంచల్ నరసింహులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్


నిందితులతో సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది

కమలాపురం : కమలాపురం పట్టణంలోని పకీర్ వీధికి చెందిన సయ్యద్ మహ్మద్ బాషా (26) హత్య కేసులో 10 మంది ముద్దాయిలను డీఎస్పీ ఎండీ షరీఫ్ పర్యవేక్షణలో అరెస్ట్ చేసినట్లు సీఐ రామక్రిష్ణారెడ్డి, ఎస్ఐ హృషికేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరులకు వివరాలను వెల్లడించారు. కమలాపురం పట్టణం పకీర్ వీధికి చెందిన మహ్మద్ బాషా అలియాస్ ఘనికి, ఇందిరమ్మ కాలనీకి చెందిన షేక్ ముబారక్‌ల మధ్య కొన్ని మనస్పర్థలు ఉండేవన్నారు. ఈ నేపథ్యంలో వారు పలు మార్లు ఘర్షణ పడ్డారన్నారు.ఇది మనసులో పెటుకున్న ముబారక్ గత నెల 30వ తేదీ రాత్రి 12.45ని. సమయంలో తన స్నేహితులైన నూర్ బాషా, హమీద్, యూనుస్, సాదక్, బాబాజీ, అభిలాష్, నూర్ మహ్మద్, రోహిత్,మహేష్‌లతో కలసి మహ్మద్ బాషాను హత్య చేయడానికి వల పన్నాడు. కత్తులు, కట్టెలు తీసుకుని మృతుని నివాసం వద్దకు చేరుకున్నారు. మృతుని తండ్రిని కట్టెలతో కొట్టి అడ్డు వచ్చిన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి మహ్మద్ బాషాను కత్తులతో పొడిచి, కట్టెలతో కొట్టి హత్య చేశారన్నారు. డీఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రత్యేక టీంలుగా ఏర్పడి మండలంలోని పందిళ్లపల్లె 4 రోడ్ల కూడలి వద్ద 10 మంది ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేశామన్నారు. వారిని కోర్టుకు హాజరు పరిచి అనంతరం జైలుకు పంపించినట్లు సీఐ, ఎస్ఐ వివరించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల హక్కులపై అవగాహన


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్

కడప కోటిరెడ్డిసర్కిల్ : సీనియర్ సిటిజన్లు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్ అన్నారు. ఆజాద్ నగర్‌లోని బృందా ఓల్డ్ ఏజ్ హోమ్‌ను శుక్రవారం జడ్జి సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సీనియర్ సిటిజన్లను పలకరించి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంరక్షణ, భద్రత కల్పించాల్సిన కుమారులు వృద్ధులను విడిచి పెట్టినా, పరిత్యాగం చేసే విధంగా బుద్ధిపూర్వకంగా వ్యవహరించినా శిక్షార్హులన్నారు. గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100, సీనియర్ సిటిజన్స్ టోల్ ఫ్రీ నెంబర్:14567గా గుర్తించుకోవాలని, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ దృష్టికి తీసుకు రావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బృంద ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు బాలసుబ్బయ్య, ఎన్జీవోలు మరియు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదం

క్షతగాత్రులను అంబులెన్స్‌లో పంపిన రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి


స్కార్పియోలో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను బయటకు తీస్తున్న దృశ్యం

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం కడప–రేణిగుంట రహదారిపై చెర్లోపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. ఆళ్లగడ్డ మండలం గాంధీ నగర్‌కు చెందిన బసవరావు కుటుంబ సభ్యులు తొమ్మిది మంది స్కార్పియోలో వెళ్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యంతో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. బసవరావు, ఆయన భార్య నాగలక్ష్మీ, కుమారుడు చైతన్య రావు, వైష్ణవి, నలుగురు చిన్న పిల్లలు ఈ ప్రమాదంలో గాయపడ్డారు. ప్రచారం ముగించుకొని వస్తున్న రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి ఇది చూసి మానవతా దృక్పదంతో స్కార్పియోలో ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసుకువచ్చి అంబులెన్స్‌లో ఆస్పత్రికి పంపారు. ఆయన వెంటఉన్న రాష్ట్ర వైఎస్సార్ సీపీ మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డి, వారి మిత్రబృందం గాయపడిన వారికి ధైర్యం చెప్పి 108 వాహనంలో ఎక్కించి పంపారు. ఎస్ఐ మధుసూదన్ రావు కేసు నమోదు చేసి వారిని రిమ్స్‌కు తరలించారు.

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య


నౌజియా (ఫైల్)

సంబేపల్లె : మండలంలోని దేవపట్ల ఆవుల వాండ్లపల్లెకు చెందిన షేక్ నౌజియా అనే డిగ్రీ విద్యార్థిని (19) శుక్రవారం ఉరువేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాలమేరకు ..ఆవులవాండ్లపల్లెకు చెందిన షేక్ మస్తాన్ ,హాజీరా దంపతుల కుమార్తె ఎస్.నౌజియా రాయచోటిలోని ఓ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో నివాసంలోని రూముపై కొక్కీకి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వారు తెలిపారు. ఎస్ఐ రామక్రిష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ట్రాక్టర్ కింద పడి మృతి


మృతి చెందిన చింతకుంట వెంకటసుబ్బయ్య

ఎర్రగుంట్ల : మండలంలోని పోట్లదుర్తి గ్రామానికి చెందిన చింతకుంట వెంకట సుబ్బయ్య (58) ట్రాక్టర్ కింద పడి మృతి చెందారని యర్రగుంట్ల ఎస్ఐ చిరంజీవి శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పోట్లదుర్తి గ్రామానికి చెందిన వెంకట సుబ్బయ్య నాపరాయి గనిని లీజుకు తీసుకుని జీవనం సాగిస్తున్నారు. ఇతడి భార్య కొన్నేళ్ల కిందటే చనిపోయింది. ఇతడికి ముగ్గురు సంతానం. నాపరాయి గనిని లీజుకు తీసుకోని జీవనం గడుపుతున్నాడు. అప్పుల బాధ తాళలేక ట్రాక్టర్ టైర్ల కింద తల పెట్టి మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ చిరంజీవి పరిశీలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

మదనపల్లె : వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. పట్టణంలోని బుగ్గ కాలువ సమీపంలో వృద్ధురాలైన నిర్మలమ్మ (60) బిక్షాటన చేస్తూ జీవిస్తోంది. గురువారం మధ్యాహ్నం సొమ్మసిల్లి తాను ఉంటున్న చోటనే పడిపోయింది. ఆమె మృతి చెందినట్లు భావించి స్థానికులు వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఆమెకు సంబంధించిన బంధువులు ఎవరైనా ఉంటే వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. అదేవిధంగా పట్టణంలోని రామ్‌నగర్ లో నివసిస్తున్న భద్రయ్య చారి (74) కదిరి రోడ్డులో కొలిమి పని చేస్తూ జీవిస్తున్నాడు. శుక్రవారం ఉదయం పని ప్రదేశానికి వెళ్తూ మార్గమధ్యంలోని మెట్రో కాంప్లెక్స్ వద్ద కుప్పకూలిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే బాధితుని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇది వాట్సాప్ గ్రూపులలో వైరల్ చేయగా గుర్తించిన కుటుంబ సభ్యులు జిల్లా ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని తీసుకెళ్లారు.

చిన్నపిల్లల వార్డులోకి పాము


మదనపల్లె : స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలోని చిన్నపిల్లల వార్డులోకి శుక్రవారం రాత్రి ఓ పాము వచ్చింది. దీంతో వార్డులోని రోగులు, సహాయకులు ఆందోళనకు గురయ్యారు. రాత్రి 7 గంటల సమయంలో చిన్నపిల్లల వార్డుకు పక్కనే ఉన్న చెట్లలో నుంచి విష సర్పం చిన్నపిల్లల వార్డులోని ప్రవేశ ద్వారం వద్దకు చేరింది. ఇది గమనించిన రోగులు వారి సహాయకులు కేకలు వేయడంతో, సెక్యూరిటీ సిబ్బంది అక్కడికి చేరుకొని పామును పట్టి చంపేశారు. ఆసుపత్రి అధికారులు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

ప్రమాదంలో భర్త దుర్మరణం – భార్యకు తీవ్రగాయాలు


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శివశంకర్

కొండాపురం : ద్విచక్ర వాహనంలో తాడిపత్రి నుంచి స్వగ్రామం ఉమ్మారెడ్డిపల్లెకు వెళ్లుతుండగా ఇన్నోవా ఢీ కొట్టడంతో కుల్లి శివశంకర్(42) అక్కడిక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకొంది. ఈ ఘటనపై తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ చంద్రశేఖర్ వివరాల మేరకు.. ముద్దనూరు మండలం ఉమ్మారెడ్డిపల్లె గ్రామానికి చెందిన కుల్లి శివశంకర్, తన భార్య రంగమ్మ తాడిపత్రిలో నివాసం ఉంటున్నారు. ఈ దంపతులకు కుమారుడు, కుమార్తె, సంతానం. కుమార్తె సర్టిఫికెట్లు తీసుకుని తాడిపత్రి నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో జాతీయ రహదారి వెంకటాపురం సర్కిల్ వద్ద ఇన్నోవా ఢీ కొంది. కుల్లి శివశంకర్ అక్కడిక్కడే మృతి చెందాడు. భార్య రంగమ్మకు తీవ్రగాయాలవడంతో తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు అక్కడి నుంచి అనంతపురానికి మేరుగైన వైద్యంకోసం తరలించారు. మృతి దేహాన్ని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు


ఓటర్లకు భరోసా కల్పిస్తున్న అడిషనల్ ఎస్పీ లోసారి సుధాకర్

వీరపునాయునిపల్లె : త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసుల సంకల్పమని జిల్లా అడిషనల్ ఎస్పీ లోసారి సుధాకర్ అన్నారు.మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన పాయసంపల్లె, అలిదెన, కీర్తిపల్లె, రుటూరు గ్రామాల్లో ఎ.ఆర్ బలగాలతో శుక్రవారం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవడమే పోలీసుల ధ్యేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పొడదుప్పిపై కుక్కల దాడి

సిద్దవటం : అటవీ ప్రాంతం నుంచి ఓ పొడదుప్పి శుక్రవారం ఉదయం సిద్దవటం మండలంలోని నేకనాపురం శివారుకు నీటి కోసం వచ్చింది. కుక్కలు దాడి చేస్తుండగా స్థానికులు కాపాడారు. కడప రేంజర్ ప్రసాద్‌కు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమై అటవీ సిబ్బంది నేకనాపురం చేరుకుని పొడదుప్పిని పరిశీలించారు. ప్రథమ చికిత్స కోసం భాకరాపేట పశు వైద్యశాలకు తరలించారు. రేంజర్ ప్రసాద్ మాట్లాడుతూ తాగునీటి కోసం వస్తున్న వణ్యప్రాణులకు ఎటువంటి హాని చేయకూడదని చెప్పారు. సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ చదువు మధ్యలో ఆపేసిన లేదా ఫెయిల్ అయిన వారికి సం॥లో 10th, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, MCA,BCA,MBA,M.Tech,B.Techపాసయ్యే దాన్సులందు.నగేష్ అకాడమి, కడప. 7569470023

SERIVCES
BUSSINESS OFFER
■ Instagro app grocery, food & other products delivery Business. Open for franchise & Partnership opportunity for details cont: 8688074484 wanted delivery boys (work also) full time

ASTROLOGY
■ దుర్గాదేవి జ్యోతిష్య పీఠం: ఎస్.వి. రాఘవేంద్ర జోషి, పునర్వివాహం, దాంపత్య సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, స్త్రీ ప్రేమ, వశీకరణం, విదేశీయానం ప్రతి సమస్యకు అంజనం, హోమాలతో 2 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపగలరు. ✆ 6364 999 444

WANTED
■ Vice Principal, Maths, Chemistry, Biology Teachers, Pet's, Wardens required for CBSE School, Rajampet, Free Hostel facility. Send resumes to www.saanviinternationalschool@gmail.com, Cont: 6300513849, 6303531357 for any enquiries.

■ Dr.Mgr University Regional Office నందు పనిచేయుటకు ,Female Admission Consellors(10) Female Tellecallers(10) Office Boy(1) కావలెను. అర్హత, అనుభవం బట్టి జీతం కలదు. సెల్: 7094077077

■ కడపలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం 12500 న్యూ ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర. సెల్: 9705826592

■ రాముడు ఆటో ఫైనాన్స్ నందు కడప, బద్వేల్, రాయచోటిలలో ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం గల లోకల్ వారికి ప్రాధాన్యత. Q: డిగ్రీ, Age: 30 లోపు శంకరాపురం, కడప. సంప్ర:7680880291/327

■ Wanted Female Telecallers Q: Degree/b.Tech/Any PG. Location: Kadapa. Salary : 12000 to 15000 Exp/Fresher. Ph: 7550254545

■ కష్టపెట్టే కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం, Hyd. Ph: 7993583999

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 18K. Ph: 9640400073, 9160900024

■ ఉద్యోగాలు: YMC నూతనంగా ప్రారంభిస్తున్న బ్రాంచ్‌లలో Job చేయుటకు యువతీ యువకులకు అవకాశం కలదు. Q: 10th, ఇంటర్, డిగ్రీ (P/F). Age 18 to 30. నో ఫీజు. సెల్: 9177342837.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

గమనిక